సరిహద్దుల్లో విధులు పటిష్టంగా నిర్వహించాలి

- డివిజన్ డిప్యూటీ కమిషనర్ దత్తురాజ్

గద్వాల అర్బన్, అక్టోబర్ 20 : జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో పటిష్టంగా విధులు నిర్వర్తించాలని ఆబ్కారీ శాఖ అధికారులకు డివిజన్ డిప్యూటీ కమిషనర్ దత్తు రాజ్ సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో అంతర్రాష్ట్ర సరి హద్దు సమన్వయ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఇతర ప్రాంతాల నుంచి అక్రమంగా మద్యం తరలించే వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. అక్రమ మద్యంపై నిఘా ఉంచాలని, వాటిని అరికట్టేందుకు తీసు కోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ విషయంలో అంతర్రాష్ట్ర ఆబ్కారీ అధికా రుల సహకారం తీసుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా ఆబ్కారీ సూప రింటెండెంట్ సైదులు, రాయిచూర్ జిల్లా డిప్యూటీ కమిషనర్ అనిల్, రాయిచూర్ జిల్లా అసిస్టెంట్ ఆబ్కారీ సూపరింటెండెంట్, యాద్గిర్ జిల్లా అసిస్టెంట్ ఆబ్కారీ సూపరింటెండెంట్ మల్లికార్జున్‌రెడ్డి, కర్నూల్ జిల్లా అసిస్టెంట్ ఆబ్కారీ సూపరిం టెండెంట్ రాజశేఖర్‌గౌడ్, ఆయా జిల్లాల ఆబ్కారీ శాఖ అధికారులు గోపాల్, హన్మానాయక్, బానోత్ పటేల్, కవిత, వెంకటరెడ్డి, నరేందర్‌రెడ్డి, బాలకృష్ణ, శ్రీనివాసులు, హన్మంతు, కవిత, శైలజ, ధనరాజ్, శ్యాంప్రసాద్ ఉన్నారు.

ఘనంగా మూలా నక్షత్ర దీపోత్సవం

మల్దకల్ ఆలయంలో మూలా నక్షత్రం దీపోత్సవం

మల్దకల్, అక్టోబర్ 20 : ఆది శిలా క్షేత్రంలో వెలిసిన స్వ యంభూ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవా రం మూలా నక్షత్ర దీపోత్స వాన్ని ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆల యంలోని అనంతశయన స్వామి, తిమ్మప్ప, లక్ష్మీమదే వికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈవో సత్యచంద్రా రెడ్డి తదితరులు దీపోత్సవాన్ని ప్రారంభించారు. ఈ దీపాలను దసరా పండుగ వరకు రాత్రి, పగలు వెలిగిస్తూనే ఉంటారు. అనంతరం భక్తులకు శేషదాస నిల యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ధీరేంద్రదాస్, బాబురావు, వెంకోబరావు, రమేశ్‌చారి, గద్వాల రఘు, చంద్రశేఖర్‌రావు, నాగ రాజు శర్మ, మధుసూదన్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్‌తోపాటు గద్వాల, రాయిచూర్, అయిజ పట్టణ ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

గట్టులో ఉద్రిక్తత

- పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన వివాదం

గట్టు, అక్టోబర్ 20 : గట్టు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ దుకాణాల కోసం దుకాణదారులు పంచాయతీ పాలకులు, అధికారులతో శుక్ర వారం వాగ్వాదానికి దిగారు. పంచాయతీ దుకాణాలకు ఇంతకుముందే వేలం జరిగింది. అయితే తక్కువకు వేలం పాడిన రెండు దుకాణాలను మాత్రమే దుకా ణదారులు నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో మూతబడిన దుకాణాలను డిప్ ద్వారా అప్పగించి అందరికీ ఆమోదయోగ్యమైన కిరాయిని నిర్ణయిస్తామని గ్రామ పంచాయతీ చాటింపు వేసింది. కాగా కొందరు దుకాణదారులు తమకు సంబం ధించిన దుకాణాలను తెరుచుకొని వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నారు. దీంతో తెరిచిన దుకాణాలను మూయించాలని పాలకులు, అధికారులు నిర్ణయిం చారు. ఈక్రమంలో కొద్ది రోజులుగా దుకాణదారులపై ఒత్తిడి తీసుకొచ్చారు. కాగా దుకాణదారులు గ్రామ పంచాయతీ వద్దకు చేరుకొని పాలకులు, అధికారు లతో వాగ్వాదానికి దిగారు. సమాచారం అందుకున్న ఎస్సై నందికర్ అక్కడికి చేరుకొని ఆరా తీశారు. అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని దుకాణదారులకు నచ్చజెప్పడంతో వివాదం సద్దుమణిగింది.

సాగు సంబురమైంది..

- బీఆర్ఎస్ పాలనలో మెండుగా సంక్షేమం
- రైతు రాజైంది తెలంగాణలోనే..
- ఎమ్మెల్యే బండ్ల సతీమణి జ్యోతి

ధరూరు, అక్టోబర్ 20 : స్వరాష్ట్రంలో సాగు సంబురమైందని, నియోజకవర్గ వ్యాప్తంగా సంక్షేమం మెండుగా ఉన్నదని ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి సతీమణి జ్యోతి పేర్కొన్నారు. అభివృద్ధి పథకాలతో రాష్ట్రం సంక్షేమమయమైందని ఆమె వివరిం చారు. అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి మరోసారి కృష్ణమోహన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి మన ఆత్మగౌ రవ ప్రభుత్వానికి పాలనా పగ్గాలు అప్ప గించాలని కోరారు. మండలంలోని గుర్రో నిపల్లి, దోర్నాల, అల్వాల్‌పాడు గ్రా మాల్లో శుక్రవారం గడప గడపకూ తిరు గుతూ కృష్ణమోహన్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం చేశారు. గ్రామ చావిడీలు, రచ్చ కట్టల వద్ద పెద్దలను కలుస్తూ కారు గుర్తుకు ఓటేద్దాం, మన అభివృద్ధిని ప్రపంచానికి చాటుదాం అని నినదించారు. రైతు రాజు గా బతుకుతున్నది ఒక్క తెలంగాణ రాష్ట్రం లోనేనన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రైతుల రోతలు అన్నీఇన్నీ కావ న్నారు. పక్క రాష్ట్రమైన కర్ణాటకలో కరెంట్ లేక రైతుకు రోడ్లపై ధర్నాలు చేస్తున్నారని గుర్తు చేశారు. రెండు పంటలకు సాగునీ రు, 24 గంటల కరెంటుతోపాటు కొనుగో లు కేంద్రాల ద్వారా పంటను కొంటున్న కేసీఆర్ ప్రభుత్వానికి, ఇతర రాష్ట్రాల ప్రభు త్వాలకు ఉన్న తేడాను ప్రజలు గమనించా లన్నారు. చెరువులు నింపి మనకు జీవన భృతి కల్పించిన బీఆర్ఎస్ పార్టీని గెలిపిం చాలని కోరారు. క్రార్యక్రమంలో వైస్ ఎం పీపీ సుదర్శన్‌రెడ్డి, జెడ్పీటీసీ పద్మ, బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్, యూత్ అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, మహి ళా నాయకులు రాధ, సంగీత, ఆయా గ్రా మాల సర్పంచులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరుతున్న ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి

ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్, బీజేపీని నమ్మొద్దు

- ఎక్కడాలేని అభివృద్ధి తెలంగాణలో..
- సుఖ సంతోషాలతో తెలంగాణ ప్రజలు

సాకేత్‌రెడ్డికి తిలకం దిద్దుతున్న పండు ముదుసలి

గట్టు,అక్టోబర్ 20: కేవలం ఓట్ల కోసం వచ్చే బీజేపీ, కాంగ్రె స్సోళ్లను ఎట్టి పరిస్థితుల్లో నమ్మొద్దని ఎమ్మెల్యే బండ్ల తన యుడు సాకేత్‌రెడ్డి సూచించారు. 'ఇంటింటికీ కృష్ణన్న' యాత్రలో భాగంగా సాకేత్‌రెడ్డి మండలంలోని ఆలూ రులో శుక్రవారం ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహిం చారు. అంతకుముందు ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేశారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి తెలంగాణలో బీఆర్ఎస్‌తో సాధ్యమైందన్నారు. సంక్షేమ పథకాలతో పేదలు సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు. సంక్షేమం మళ్లీ కొనసాగాలంటే మరోసారి బీఆర్ఎస్‌ను ఆదరించాలని కోరారు. అధికారం చేపట్టిన ఆరునెలల్లోనే కర్ణాటకలో కాంగ్రెస్ సం క్షేమాన్ని అమలు చేయలేక చేతు లెత్తేసిందని విమర్శించా రు. పార్టీ శ్రేణులు ప్రభు త్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మరో సారి బీఆర్ఎస్‌ను ఆదరించేలా చూడాలని సాకేత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రచారం లో సర్పంచ్ కుర్వ మల్లమ్మ, ఎంపీటీసీ ఆనంద్‌గౌడ్, ఉపసర్పంచ్ వీరేశ్, ఎంపీపీ విజ య్‌కుమార్, పీఏసీసీఎస్ చైర్మ న్ క్యామ వెంకటేశ్, బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ఆర్యవైశ్య సం ఘం జిల్లా అధ్యక్షుడు బిలకంటి రాము, బీఆర్ఎస్ సీనియ ర్ నాయకుడు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, అంగడి బస్వ రాజు, రామునాయుడు, బజారి, రామకృష్ణనాయుడు, వీరేశ్‌స్వామి పాల్గొన్నారు.

సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలి

గద్వాల టౌన్, అక్టోబర్ 20 : ప్రభుత్వ దవాఖానల్లో సాధారణ కాన్పుల సంఖ్యను పెంచా ల్సిన బాధ్యత అందిరిపై ఉందని ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో శశికళ అన్నారు. జిల్లా కేంద్రం లోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో శుక్రవారం సీ సెక్షన్‌పై ఆడిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎనీమియా వ్యాధితో బాధపడుతున్న గర్భిణులకు ఐరన్ సుక్రోజ్ ఇంజక్షన్, బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్ సేవలు అందించాలని సూచించారు. హైరిస్క్ కేసులను జిల్లా దవాఖానకు రెఫర్ చేయాలన్నారు. అత్యవసరమైతేనే సీ సెక్షన్ చేయాలని, అనవసరంగా చేయరాదని చెప్పారు. కార్యక్రమంలో ఆర్ఎంవో నృశాలి, డాక్టర్ స్రవంతి, మేఘన అధికారులు పాల్గొన్నారు.

సరస్వతీదేవి అలంకరణలో అంబాభవాని

గట్టు, అక్టోబర్ 20 : అంబాభవాని ఆలయంలో అమ్మవారు శుక్రవారం సరస్వతీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

పలు అవతారాల్లో అమ్మవార్లు..

మల్దకల్, అక్టోబర్ 20 : ఆదిశిలా క్షేత్రంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం ఉదయం అమ్మ వారు సరస్వతీదేవి అవతారంలో, సాయంత్రం ధన లక్ష్మీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆర్చకులు అమ్మవారికి పంచామృ తాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే రాత్రి కుంకుమార్చన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం రాత్రి ఆలయంలో బతు కమ్మ పూజలు నిర్వహించారు. గ్రామంలో ఊరేగిం చిన అనంతరం దేవర చెరువులో నిమజ్జనం చేశారు.

కోటలోని ఆలయంలో..

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కోటలోని భూలక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో స్వామివారిని ఉత్సవా ల్లో భాగంగా పల్లకీపై ఊరేగించారు. స్వామిని దర్శిం చుకునేందుకు అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు..

జిల్లా కేంద్రంలోని కన్యకాపరమేశ్వరి అమ్మవారిని ఎ మ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి దర్శించుకున్నారు. ఈ సంద ర్భంగా అమ్మవారికి పూజలు నిర్వహించిన అనం తరం అర్చకులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు ఇచ్చి సన్మానించారు. అలాగే మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, కౌన్సిలర్లు నాగిరెడ్డి, శ్రీనివాసులు, శ్రీను, బీఆ ర్ఎస్ నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

ధనలక్ష్మీ రూపంలో అమ్మవారు

గద్వాల టౌన్, అక్టోబర్ 20 : శరన్నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆలయా న్నింటిలోనూ అమ్మవారికి విశిష్ట పూజలు నిర్వహిస్తు న్నారు. ఉత్సవాల్లో భాగంగా ఆరవరోజు శుక్రవారం అమ్మవా రు భక్తులకు ధనలక్ష్మీ రూపంలో దర్శనమి చ్చారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు చేసి మొక్కులు చెల్లిం చుకున్నారు.

ఉపాధి పనుల పరిశీలన

కేటీదొడ్డి, అక్టోబర్ 20 : నర్సరీల్లోని బ్యాగుల్లో ఎర్ర, నల్లమట్టి వేసి విత్త నాలు వేస్తే మొక్కలు పెరుగుతాయని ఎంపీడీవో అజీర్ మొహిద్దీన్ తెలి పారు. మండలంలోని గువ్వలదిన్నె, పూజారితండా గ్రామాల్లోని నర్సరీల్లో మొక్కలకు ఎర్రమట్టి, నల్లమట్టి సేక రించి జల్లెడ పట్టించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రకాల మట్టిని జల్లెడ పట్టి బ్యాగుల్లో నింపి విత్తనాలు వేస్తామన్నారు. అందులో ఎరువు కూడా వేస్తామ న్నారు. ఇలా చేయడం వల్ల మొక్కలు బాగా పెరుగుతాయని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మిర్జా హుస్సేన్‌బేగ్, ఫీల్డ్ అసిస్టెంట్ వీరన్న, వన సేవకుడు వెంకటప్ప తది తరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై ' 1 ' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.

Cont. 7799955358, 7799955357

NT-MBNR

WANTED

★ సోనాలికా షోరూం శ్రీలక్ష్మీట్రాక్టర్స్ కల్వకుర్తిలో పని చేయుటకు సేల్స్‌మెన్లు, రిసెప్షనిస్ట్ (లేడీస్) కావలెను. Call +91 9059899575, 9885781835, 9398226899

NT-MBNR

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.

NT-320501-All

PLOT FOR SALE

★కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.

NT-310400

KIDNY STONES

★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం||, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.

NT-320707

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified 4 lines Advt

Rs. 200/- Only (B/W)

Additional Line 50/- Only

For Advertisement Enquiry Please Contact...

9182777641
9182777654
9182777794